నర్సంపేట శాసన సభ్యులుగా ఎన్నికైన దొంతి మాధవ రెడ్డి కి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి కృష్ణ వేణి




నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

సోమవారం 04, డిసెంబర్ 2023




# విజయ దుందుభి

ఆదినుండి కొనసాగిన హస్తం హవా

-ప్రజామోద ముద్ర హస్తానిదే

-మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ కైవసం

రౌండ్ రౌండ్ కు సత్తా చాటిన హస్తం

-బీఆర్ ఎస్ కు 2

2 లో..



ములుగు సితక్క గెలుపు



కొండ సురేఖ గెలుపు



53131 ఓట్ల మెజార్టీ తో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్



50077 ఓట్ల మెజార్టీ తో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ గెలుపు



నాయిని రాజేందర్ రెడ్డి గెలుపు



దొంతి మాధవ్ రెడ్డి గెలుపు



యశ్వని రెడ్డి గెలుపు



నాగరాజు గెలుపు



రేవూరి ప్రకాష్ రెడ్డి (కాంగ్రెస్ ) 8271 పరకాలజి



గండ్ర సత

**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 3,మేజర్ న్యూస్ (సూర్య):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయదుంధుభి మ్రోగించారు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజామోదముద్ర హస్తానికి వేయడంతో మొత్తం 12 స్థానాల్లో 10 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.బిఆర్ఎస్ రెండు గెలుచుకుంది.ములుగు నియోజకవర్గం లో మొత్తం 187597 ఓట్లు పోల్ కాగా బిజెపి 5388,కాంగ్రెస్ 102267,బిఆర్ఎస్ లకు 68567 లు రాగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క 33700 మెజారిటీ తో గెలుపొందారు.డోర్నకల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్..అభ్యర్థి ధరం సోత్ రెడ్యానాయక్... పై.. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రా రామచంద్రనాయక్ (53131 ) మెజార్టీతో గెలుపొందారు.ఇందులోపోస్టల్ బ్యాలెట్. కాంగ్రెస్ 714 ఓట్లు రాగా. ..బి ఆర్ ఎస్ కు 287 ఓట్లు వచ్చాయి. 427 ఓట్లతో కాంగ్రెస్ కు మెజార్టీ రాగా 53131 ఓట్ల మెజార్టీ తో కాంగ్రెస్ ఆభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ గెలుపొందారు.మొత్తం 1,91,579 ఓట్లు పోల్ కాగా బిఆర్ ఎస్ కు 62169, కాంగ్రెస్ కు 1,14,873 రాగా 53131 ఓట్ల మెజారిటీతో రామచంద్రు నాయక్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు.

## ప్రభుత్వాన్ని చీదరించుకున్న ఉద్యోగులు...

### పోస్టల్ బ్యాలెట్లో 85% కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు



2 లో..

**ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 3 (మేజర్ న్యూస్)** ప్రభుత్వ పాలనపై ప్రభుత్వ ఉద్యోగులు ఎంతగా విసిగి వేసారి పోయారో వారి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ చూస్తే అర్థమవుతుంది. ఆదివారం జరిగిన కౌంటింగ్లో అధికార పార్టీని చీదరించుకునేలా ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు తో వివరించారు.

## అనుభవం ఓడింది 26 ఏళ్ల వయసు గెల్చింది

ఎర్రబెల్లి దయాకర్ రావుపై యశస్విని రెడ్డి ఘన విజయం. బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుపై 46,402 మెజారిటీతో గెలుపొందిన యశస్విని రెడ్డి పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ చరిత్రను తిరగరాసిన యశస్విని రెడ్డి.ఓటమెరుగని నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఈ సారి ఓటమి తప్పలేదు.ఎర్రబెల్లి అనుభవమంత లేని 26 సంవత్సరాల అమ్మాయి గెలుపు తెలంగాణ రాష్ట్రమంతా చర్చానీయాంశంగా మారింది.



2 లో..

# విజయ దుందుభి




**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య):**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయదుంధుభి మ్రోగించారు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజామోదముద్ర హస్తానికి వేయడంతో మొత్తం 12 స్థానాల్లో 10 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.బిఆర్ఎస్ రెండు గెలుచుకుంది.

ములుగు నియోజకవర్గం లో మొత్తం 187597 ఓట్లు పోల్ కాగా బిజెపి 5388,కాంగ్రెస్ 102267,బిఆర్ఎస్ లకు 68567 లు రాగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క 33700 మెజారిటీ తో గెలుపొందారు.

డోర్నకల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్..అభ్యర్థి ధరం సోత్ రెడ్యానాయక్... పై.. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రా రామచంద్రనాయక్ (53131 ) మెజార్టీతో గెలుపొందారు.ఇందులోపోస్టల్ బ్యాలెట్. కాంగ్రెస్ 714 ఓట్లు రాగా. ..బి ఆర్ ఎస్ కు 287 ఓట్లు వచ్చాయి. 427 ఓట్లతో కాంగ్రెస్ కు మెజార్టీ రాగా 53131 ఓట్ల మెజార్టీ తో కాంగ్రెస్ ఆభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ గెలుపొందారు.మొత్తం 1,91,579 ఓట్లు పోల్ కాగా బిఆర్ ఎస్ కు 62169, కాంగ్రెస్ కు 1,14,873 రాగా 53131 ఓట్ల మెజారిటీతో రామచంద్రు నాయక్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు.పరకాల నియోజకవర్గం 18రౌండ్ ల ఓట్ల లెక్కింపుతోబి ఆర్ఎస్ 63853, కాంగ్రెస్71224, బిజెపి: 38418,లు రాగా పోస్టల్ బ్యాలెట్,కాంగ్రెస్ కు 1000 ఓట్లు బీఆర్ఎస్ కు 200 ఓట్లు వచ్చాయి.కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి రేవూరు ప్రకాష్ రెడ్డి 8271 మెజారిటీ తో గెలుపొందారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ,బిఆర్ఎస్ 56692కాంగ్రెస్ 69618,బిజెపి29 932,కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి 12926 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.మహబూబాబాద్ నియోజక వర్గంలో 21రౌండ్ లలో బిఆర్ ఎస్ 66473,కాంగ్రెస్ 116644బిజెపి 17038లు సాధించగా 50077 ఓట్ల మెజార్టీ తో కాంగ్రెస్ ఆభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ గెలుపొందారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లో బి జెపి కి 51682,బి ఆర్ఎస్ కు 42535,కాంగ్రెస్ లకు 56725,రాగా కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ భారీ మెజారిటీతో గెలుపొందారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో 21రౌండ్లలో బిఆర్ఎస్ 1,01239,కాంగ్రెస్ 93209,బిజెపి 4931రాగా మొత్తం1,99379 పోల్ కాగా బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి 8030 మెజారిటీ తో గెలుపొందారు.జనగామ నియోజకవర్గం లోమొత్తం 2,01940 పోల్ కాగా 20 రౌండ్లలో బి.ఆర్.ఎస్ 98557,కాంగ్రెస్ 82139,బిజెపి -7595 లు సాదించిగా జనగామ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి 16418 మెజారిటీ తో గెలుపొందారు.భూపాలపల్లి నియోజకవర్గం లో మొత్తం 209476 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు,1,23,116 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కి 70,417 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి డిపాజిట్ కోల్పోయి 14,731 ఓట్లు సాధించారు. భూపాలపల్లి అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు 52, వేల 699 భారీ మెజార్టీ సాధించారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ లోను కాంగ్రెస్ హవా కొనసాగింది. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు 850 రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 241, బిజెపి అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి కి 121 ఓట్లు వచ్చాయి. ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల అధికారి రమాదేవి చేతుల మీదుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే



అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యే నియామక పత్రాన్ని అందుకున్నారు.నర్సంపేట బి ఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పై , కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి 18,889 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.మొత్తం పోలయిన ఓట్లు 2,04,001కాగా కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కి 1,03,181,బి ఆర్ ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కి 85,001, బీజేపీ అభ్యర్థి కంభం పాటి పుల్లారావు (ప్రతాప్ ) 3,017, బిఎస్పి అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ కి 1517, పెద్దారపు రమేష్ కు 1089, ఇమ్మడి చిన్ని కృష్ణ యాదవ్ కి 1347, గోనె యువరాజు 2450,అరెల్లి లత కు 518, ప్రతాప్ రెడ్డి మొగిలి కి 1399, మొగిలిచర్ల సందీప్ కు 561, బానోత్ ప్రేమాకుమార్ కు 1114, భూషబోయిన సురేష్ కుమార్ కు 352, పెంచాల శ్రీనివాస్ కు 616, గుండెబోయిన రమేష్ కు 717, బానోత్ శ్రీనివాస్ కు 206, ఉండ్రాతి వీరాస్వామి కి 196, నోటా కు 730 పోలయ్యాయి.

వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్ నాగరాజు,బి ఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ పై 20000మెజారిటితో గెలుపొంది ఘన విజయం సాధించారు.పాలకుర్తి నియోజకవర్గంలో హస్తం హవా కొనసాగింది.21వ రౌండ్ పూర్తయ్యేసరికి పాలకుర్తి బి ఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి 46,402ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలాయి.

## వరంగల్ తూర్పు శాసన సభ్యులురాలుగా ఎన్నికైన శ్రీమతి కొండ సురేఖ అభ్యర్థినికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి షేక్ రిజవాన్ బాషా



## వర్ధన్నపేట శాసన సభ్యులుగా ఎన్నికైన కె.ఆర్. నాగరాజు అభ్యర్థికి ధ్రువీకరణ పత్రం అందజేసిన రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాఖెడే



## పేటలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు పోలయినా ఓట్లు

**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):**
నర్సంపేట శాసనసభ ఎన్నికల్లో మొత్తం 16 మంది బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో సమీప బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి 18,889 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.మొత్తం పోలయిన ఓట్లు 2,04,001.. కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కి 1,03,181,బి ఆర్ ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కి 85,001, బీజేపీ అభ్యర్థి కంభం పాటి పుల్లారావు (ప్రతాప్ ) 3,017, బిఎస్పి అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ కి 1517, పెద్దారపు రమేష్ కు 1089, ఇమ్మడి చిన్ని కృష్ణ యాదవ్ కి 1347, గోనె యువరాజు 2450,అరెల్లి లత కు 518, ప్రతాప్ రెడ్డి మొగిలి కి 1399, మొగిలిచర్ల సందీప్ కు 561, బానోత్ ప్రేమాకుమార్ కు 1114, భూషబోయిన సురేష్ కుమార్ కు 352, పెంచాల శ్రీనివాస్ కు 616, గుండెబోయిన రమేష్ కు 717, బానోత్ శ్రీనివాస్ కు 206, ఉండ్రాతి వీరాస్వామి కి 196, నోటా కు 730 పోలయ్యాయి.

## భూపాలపల్లిలో కాంగ్రెస్ ఘనవిజయం

**52,699 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన గండ్ర సత్యనారాయణ రావు**
**ప్రతి రౌండ్ లోను ఆధిక్యత**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్: భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆదివారం ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్ లోను కాంగ్రెస్ పార్టీ తన ఆధిక్యతను చాటుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు,1,22,266 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కి 70,176 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి డిపాజిట్ కోల్పోయి 13922 ఓట్లు సాధించారు. భూపాలపల్లి అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు 52, వేల 699 భారీ మెజార్టీ సాధించారు.

## ప్రభుత్వాన్ని చీదరించుకున్న ఉద్యోగులు...

ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా 1767 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలుకాగా వీటిలో 1358 ఓట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కకు రాగా అధికార బీఆర్ఎస్ పార్టీకి కేవలం 240 ఓట్లు మాత్రమే వచ్చాయి. భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి 126 ఓట్లు వచ్చాయి. మొత్తంగా ప్రభుత్వ పాలనపై ఓటు ద్వారా తమ వైఖరిని ప్రభుత్వ అధికారులు స్పష్టం చేసినట్టు తేటతెల్లమవుతుంది

## అనుభవం ఓడింది 26 ఏళ్ల వయసు గెల్చింది

**ఏడు సార్లు ఓటమి ఎరుగని నేతను ఓడించడం ఒక సంచలనంగా మారింది.**
**కనీసం రాజకీయ అనుభవం లేని ఒక సామాన్య అమ్మాయి చేతిలో ఓటమి.**
**ఎన్నికలకు నెల ముందు అభ్యర్థిత్వాన్ని పొంది ప్రజల మనసును గెలిచింది.**
**రాజకీయ అనుభవం లేని చోట 40 సంవత్సరాల అనుభవం నిలవలేకపోయింది.**
**చివరికి ప్రజా సేవకే పట్టం కట్టిన పాలకుర్తి నియోజక వర్గ ప్రజలు.**

**రాయపర్తి(మేజర్ న్యూస్ సూర్య) 3డిసెంబర్**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలఫలితాలు ఊహించని రీతిలో వెలువడుతున్నాయి.గెలుస్తారనుకున్న కీలక నేతలు ఓడిపోతుండగా..ఎవరూ ఊహించని అభ్యర్థులు విజయంసాధిస్తున్నారు. పాలకుర్తిలో సైతం ఇలాంటిఫలితమే వచ్చింది. 30 ఏళ్ల రాజకీయ సుధీర్ఘఅనుభవం ఉన్న నేత, మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఓటమి పాలయ్యారు. పాలకుర్తిలో 26 ఏళ్లకాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి చేతిలో ఎర్రబెల్లి ఓటమి చవి చూశారని మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల ప్రజలు బహిరంగ గానే చర్చించుకుంటున్నారు.నీ ముఖ్య అనుచరులే నీ ఓటమి లో ముఖ్య పాత్ర పోషించారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



# కోల్ బెల్ట్ లో కాంగ్రెస్ తుఫాన్

**భూపాలపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఘనవిజయం**
**52,699 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన గండ్ర సత్యనారాయణ రావు**
**ప్రతి రౌండ్ లోను ఆధిక్యత**
**పోస్టల్ బ్యాలెట్ లోను కాంగ్రెస్ హవా**
**మరోసారి డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి**



**భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్:** కోల్ బెల్ట్ లో కాంగ్రెస్ తుఫాన్ కొనసాగింది. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆదివారం ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్ లోను కాంగ్రెస్ పార్టీ తన ఆధిక్యతను చాటుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు,1,23,116 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కి 70,417 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి డిపాజిట్ కోల్పోయి 14,731 ఓట్లు సాధించారు. భూపాలపల్లి అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు 52, వేల 699 భారీ మెజార్టీ సాధించారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ లోను కాంగ్రెస్ హవా కొనసాగింది. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు 850 రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 241, బిజెపి అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి కి 121 ఓట్లు వచ్చాయి. ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల అధికారి రమాదేవి చేతుల మీదుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యే నియామక పత్రాన్ని అందుకున్నారు.

## పేటలో హస్తం దే హవా

**పెద్ది పై 18,889 ఓట్ల మెజారిటీ తో గెలిచిన దొంతి**

**ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తాం : తాజా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**



నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):
కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను పక్కగా అమలు చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తామని తాజా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ లోని ఎనుమాముల మార్కెట్ యార్డ్ లో సార్వత్రిక ఎన్నికల్లో నిర్వహించిన ఓటింగ్ కేంద్రాల్లో దొంతి మాధవరెడ్డి సమీప బి ఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పై 18,889ఓట్ల తో గెలుపొందారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద విలేకరుల తో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పాలన పట్ల విసుగు చెందారని, అవినీతి, అక్రమాలను చూసి కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఆరు గ్యారంటీ లను పక్కగా ఆమలు చేస్తామని అన్నారు.

## పేటలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు పోలయినా ఓట్లు

**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):**
నర్సంపేట శాసనసభ ఎన్నికల్లో మొత్తం 16 మంది బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో సమీప బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి 18,889 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.మొత్తం పోలయిన ఓట్లు 2,04,001.. కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కి 1,03,181,బి ఆర్ ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కి 85,001, బీజేపీ అభ్యర్థి కంభం పాటి పుల్లారావు (ప్రతాప్ ) 3,017, బిఎస్పి అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ కి 1517, పెద్దారపు రమేష్ కు 1089, ఇమ్మడి చిన్ని కృష్ణ యాదవ్ కి 1347, గోనె యువరాజు 2450,అరెల్లి లత కు 518, ప్రతాప్ రెడ్డి మొగిలి కి 1399, మొగిలిచర్ల సందీప్ కు 561, బానోత్ ప్రేమాకుమార్ కు 1114, భూషబోయిన సురేష్ కుమార్ కు 352, పెంచాల శ్రీనివాస్ కు 616, గుండెబోయిన రమేష్ కు 717, బానోత్ శ్రీనివాస్ కు 206, ఉంద్రాతి వీరాస్వామి కి 196, నోటా కు 730 పోలయ్యాయి.

## మైలారం వద్ద రోడ్డు ప్రమాదం

**ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ**

**ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు**

గణపురం డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆస్పత్రికి తరలించారు. గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయికిరణ్ (22), పవన్ కల్యాణ్ లు ఇద్దరు బుద్దారంలోని బంధువుల గృహప్రవేశానికి హాజరై తిరిగి స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో గణపురం మండలం మైలారం పెట్రోల్ పంపు సమీపంలో బుల్లెట్ బైక్ ను లారీ ఢీ కొట్టడంతో.రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయికిరణ్ (22), అక్కడికక్కడే మృతి చెందగా పవన్ కల్యాణ్ కు కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.



## అంబరాన్నంటిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు...

**టపాసులు పేల్చి సంబరాలు..**

**స్వీట్లు పంపిణీ...**

**ఇంటింటికి తిరిగి కృతజ్ఞతలు....**



కేసముద్రం,డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మురళి నాయక్ తన సమీప టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పై 50171 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల 10 సంవత్సరాల నిరీక్షణకు తెరపడి, పార్టీ చేసిన అలుపెరుగని పోరాటం ఫలించి రాష్ట్రంలో అనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానున్న తరుణంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు మిన్నంటాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో ఒకరిపై ఒకరు కుంకుమలు చల్లుకొని,టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మురళి నాయక్ విజయభేరి మ్రోగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు సతీమణి, కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర రావు, టౌన్ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేసముద్రం స్టేషన్ లో ఇంటింటికి తిరిగి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ టౌన్ అధ్యక్షులు రావుల మురళి,కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకులు తేరాల వీరభద్రం,చిదురాల వసంతరావు,తరాల వీరేష్ యాదవ్,పోలేపాక నాగరాజు,ఓలం రమేష్, మహమ్మద్ అయుబ్ ఖాన్, ఎండీ.తాజుద్దీన్, మహమ్మద్ రఫీ ఖాన్, మంచన మనోహర్,బానోత్ బాలు నాయక్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, తోట మధు, అల్లం గణేష్, తోట అఖిల్, పరాంకుశం శ్రీహరి, సేవల్, రషీద్ ఖాన్, మహమ్మద్ రియాజ్, సోషల్ మీడియా యశ్వంత్,విజేందర్ రెడ్డి, తోట సుధాకర్, బానోత్ మహేష్,అల్లం నిరంజన్, బాదావత్ సురేష్, జల్లంపల్లి శ్రీను,అంగోతు భద్రంతో పాటు పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల విజయోత్సవ ర్యాలీ

**పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకుడు శ్రీపాది సతీష్**

వర్ధన్నపేట ప్రతినిధి డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య):
2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని చోట్ల విజయ దుందుభి మోగిస్తున్న సందర్భంగా పురస్కరించుకొని ఆ పార్టీ కార్యకర్తలు ఆనంద ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. వద్దన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు 20,000 పైసలుకు మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ పై గెలవడంతో వర్ధన్నపేట మండలంలోని కత్రియల, ఉప్పరపల్లి, చెన్నారం, నల్లబెల్లి గ్రామాలలో కాంగ్రెస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు శ్రీపాది సతీష్ ఆధ్వర్యంలో గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కిసాన్ సెల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు గుజ్జా రవీందర్ రెడ్డి, మహమ్మద్ అక్బర్, గ్రామ పార్టీ అధ్యక్షులుబండారి సతీష్, గజ్జల సదయ్య, వరంగల్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తీగల సునీత, గజ్జల సంజీవ మండల నాయకులు మహమ్మద్ కరీం పాషా,నాంపల్లి రవీందర్, ముత్యాల కొమ్మలు, తాటికాయల కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# డాక్టర్ మురళి నాయక్ గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**టపాసులు పేల్చి సంబరాలు..**

కేసముద్రం,డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మురళి నాయక్ తన సమీప టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పై 50171 ఓట్ల భారీ మెజారిటీతో ఫలితంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పది సంవత్సరాల నిరీక్షణకు తెరపడి,రాష్ట్రంలో అనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానున్న తరుణంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు మిన్నంటాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో ఒకరిపై ఒకరు కుంకుమలు చల్లుకొని,టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షులు రావుల మురళి,కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు తేరాల వీరభద్రం,చిదురాల వసంతరావు,తరాల వీరేష్ యాదవ్,పోలేపాక నాగరాజు,ఓలం రమేష్, మహమ్మద్ అయుబ్ ఖాన్, ఎండీ.తాజుద్దీన్, మహమ్మద్ రఫీ ఖాన్, బానోత్ బాలు నాయక్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, అల్లం గణేష్, తోట అఖిల్, పరాంకుశం శ్రీహరి, సేవల్, రషీద్ ఖాన్, మహమ్మద్ రియాజ్, విజేందర్ రెడ్డి,తోట సుధాకర్,అల్లం నిరంజన్, బాదావత్ సురేష్,ఎం. రమేష్ జల్లంపల్లి శ్రీను, అంగోతు భద్రంతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జయకేతనం

**డోర్నకల్ సింహాసనం హస్తగతం.**

**చరిత్ర సృష్టించిన రామచంద్రునాయక్ గెలుపు.**

**53131ఓట్ల భారీ మెజారిటీతో విజయదుంధుభి.**

**అంబరాన్నంటిన సంబురాలు.**

డోర్నకల్ ప్రతినిధి డిసెంబర్3,మేజర్ న్యూస్ (సూర్య):

ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగుర వేసింది.కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రునాయక్ గెలుపుతో నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలాయి.అసెంబ్లీ ఏర్పడిన తర్వాత ఇంతటి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన ఘనత రామచంద్రునాయక్ కే దక్కింది.

డోర్నకల్ నియోజకవర్గం లో మొత్తం1,91,579 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రునాయక్,1,14,873ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి ధరంసోత్ రెడ్యానాయక్ కి 62169 ఓట్లు సాధించారు. డోర్నకల్ అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో రికార్డు స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రునాయక్ 53131 ఓట్ల తో భారీ మెజార్టీ సాధించారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ లోను కాంగ్రెస్ హవా




కొనసాగింది. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రునాయక్ కు714 రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి ధరంసోత్ రెడ్యానాయక్ కు 287, బిజెపి అభ్యర్థి భూక్య సంగీత కు డిపాజిట్ గల్లంతయ్యింది.

# మైలారం వద్ద రోడ్డు ప్రమాదం

**ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ**

**ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు**

గణపురం డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆస్పత్రికి తరలించారు. గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయికిరణ్ (22), పవన్ కల్యాణ్ లు ఇద్దరు బుద్దారంలోని బంధువుల గృహప్రవేశానికి హాజరై తిరిగి స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో గణపురం మండలం మైలారం పెట్రోల్ పంపు సమీపంలో బుల్లెట్ బైక్ ను లారీ ఢీ కొట్టడంతో.రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయికిరణ్ (22), అక్కడికక్కడే మృతి చెందగా పవన్ కల్యాణ్ కు కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.



## సిపిఐ బలపరచిన అభ్యర్థుల గెలుపుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు...

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ ఏ స్టాలిన్..**



కేసముద్రం, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు సహకరించిన కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నద్దునూరి అశోక్ స్టాలిన్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఎన్ ఎ స్టాలిన్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించినందున ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రాష్ట్రంలో పేదవారికి ఇళ్ల స్థలాలు ఇండ్లు, ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని, ఉమ్మడి వరంగల్ లో అండర్ డ్రైనేజీ రోడ్లు, విద్యా, వైద్య సౌకర్యాలు మెరుగుపరుచుటకు నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు ప్రభుత్వం కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో డాక్టర్ మురళీ నాయక్ గెలుపుకు కృషి చేసిన నియోజక వర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ను ఆశీర్వాదించిన ప్రజలకు పాదాభివందనం

**సీరోల్ డిసెంబర్ 03: మేజర్ న్యూస్ (సూర్య)**

కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి,దీవించిన డోర్నకల్ నియోజకవర్గ, కురవి, సీరోల్ మండల పార్టీ కార్యకర్తలకు,నాయకులకు, శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాట్లు కాంగ్రెస్ పార్టీ కురవి, సీరోల్ అధ్యక్షులు అంబటి.వీరభద్రం, కరుణాకర్ రెడ్డి తెలిపారు.

రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు ప్రయత్నం చేస్తామని ప్రజల అభిప్రాయం మేరకు పనిచేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారుల

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**గార్ల డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య)**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య 57,309 మెజార్టీతో గెలవడంతో ఆదివారం మండల కేంద్రంలో పి ఏ సి ఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక నెహ్రూ సెంటర్ లో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు.సర్పంచ్ బన్సిలాల్ జడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్ భూక్యా నాగేశ్వరరావు యాకుబ్ పాషా హతిరామ్ జగదీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కోరం కనకయ్య విజయానికి సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు వడ్లమూడి దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

